# యేసు పునరుత్థాన
# ప్రాముఖ్యత



# యేసు పునరుత్థానము యొక్క ప్రాముఖ్యత

# IMPORTANCE OF JESUS' RESURRECTION

**R 3374**

www.foodfornewcreature.com

# యేసు పునరుత్థానము యొక్క ప్రాముఖ్యత

## —మత్తయి. 28:1-15.—జూన్ 19.—

### ఆధార వచనం: "ఇప్పుడైతే నిద్రించిన వారిలో ప్రథమఫలముగా, క్రీస్తు మృతులలో నుండి లేపబడియున్నాడు." - 1 కొరింథీయులకు 15:20.

మన ప్రభువు పునరుత్థానం యొక్క ప్రాముఖ్యతను—అది సమస్త సువార్త సందేశంపై చూపే ప్రభావాన్ని—గ్రహించినవారు చాలా తక్కువమంది ఉన్నట్లు కనిపిస్తుంది. "క్రీస్తు లేపబడియుండని యెడల మేము చేయు ప్రకటన వ్యర్థమే, మీ విశ్వాసమును వ్యర్థమే.....అంతేకాదు, క్రీస్తునందు నిద్రించిన వారును నశించిరి." (**1 కొరింథీయులకు 15:14,18**) అని అపొస్తలుడు వ్రాసినప్పుడు దానిపై ఎంత ఆధారపడి ఉందో సూచించాడు. ప్రభువు యొక్క అనుచరులమని చెప్పుకునే వారిలో, మత గురువులు (clergy) మరియు సామాన్య విశ్వాసులు (laity), పునరుత్థానమును అభినందించడంలో విఫలమయ్యే వారు-నిజానికి దానిని నమ్మని వారు-చాలా పెద్ద సంఖ్యలో ఉన్నారు. నిజంగా దానిని నమ్ముతున్న వారి సంఖ్య చాలా తక్కువ. చాలామంది, చీకటి యుగాల నుండి మనకు అందిన బోధనల ప్రభావంతో, మరణము అంటే జీవితం నిలిచిపోవడమని మరియు లేఖనాలు ప్రకటించినట్లుగా, "ఆ దినముననే వారి ఆలోచనలు నశించును" అని గ్రహించడంలో పూర్తిగా విఫలమవుతున్నారు. దీనికి విరుద్ధంగా, క్రైస్తవ ప్రపంచంలోని అధిక సంఖ్యాకులు అసలు మరణమే లేదని, మరణించినవారు మరణించడానికి ముందు కంటే ఇప్పుడు వారు మరింత సజీవంగా ఉన్నారని నమ్మడం ప్రారంభించారు. ఈ ఆలోచనను ఇతరుల మాదిరిగానే మన ప్రభువుకు కూడా వర్తింపజేస్తూ, "క్రీస్తు మన పాపముల నిమిత్తము మరణించి,

మూడవ దినమున తిరిగి లేచెను" అనే లేఖన ప్రకటనను వారు అభినందించడం లేదు. వారు ఆయనను ఆ సమయమంతయు సజీవంగా ఉన్నట్లుగాను, సమాధిలో ప్రాణం లేదా జీవం లేకుండా ఉన్నది కేవలం ఆయన మాంస సంబంధమైన శరీరమే అనియు, మరియు మూడవ దినమున జరిగిన పునరుత్థానము ఆయన తిరిగి జీవములోనికి రావడము కాదని, కేవలం ఆయన మృతదేహమునకు తిరిగి ప్రాణము పోయడమేనని భావిస్తారు.

## పొరపాటు గందరగోళానికి దారితీస్తుంది

## ERROR LEADS TO CONFUSION


మధ్యయుగ కాలం నాటి పొరపాట్ల వల్ల కలిగిన ఈ గందరగోళం, సంస్కర్తల (reformers) ద్వారా స్వీకరించబడి నేడు నాగరిక ప్రపంచంలోని ప్రజల మనస్సులలో నాటుకుపోయింది, దీనివల్ల క్రైస్తవ ప్రజలలో అధికమైన వారు మన ప్రభువు యొక్క పునరుత్థాన ప్రాముఖ్యతకు సంబంధించి లేఖనాల్లోని ప్రకటనలను అభినందించలేకపోతున్నారు. యేసు మృతులలో నుండి లేపబడని పక్షమున, మన విశ్వాసము వ్యర్థము, మనం ప్రకటించుట వ్యర్థము అని మనం ఇప్పుడే ఉదహరించిన అపొస్తలుడిని విశ్వసించడానికి బదులుగా, క్రైస్తవ ప్రపంచంలోని అత్యధిక ప్రజలు దీనికి పూర్తి విరుద్ధం లేదా



వ్యతిరేకం గా చెప్పడానికి మొగ్గు చూపుతారు: "ఒకవేళ యేసు ***శరీరం*** సమాధిలోనే ఉండిపోయినట్లయితే, మన ప్రియమైన మృతులకు వచ్చే తేడా ఏమిటి? మన బోధనకు కలిగే మార్పు ఏమిటి? అసలు మన విశ్వాసానికి వచ్చే తేడా ఏమిటి? ". కాబట్టి, మరణించిన వారు మృతులని—మరణమనే నిద్ర నుండి మేల్కొనే వరకు వారు ఎటువంటి స్పృహతో కూడిన ఉనికిని కలిగి

ఉండలేరని గ్రహించిన వారు మాత్రమే పునరుత్థానము యొక్క ప్రాముఖ్యతను నిజంగా అభినందించగలరు.

యేసు మృతులలో నుండి లేపబడకపోయి ఉంటే, సువార్త ప్రకటించడానికి మనకు ఎటువంటి ఆధారం ఉండేది కాదు– ఎందుకంటే దేవుని కృప ద్వారా, యేసు మరణము తండ్రి అయిన ఆదాముకు మరియు అతని సంతానానికి విమోచన క్రయధనము అనియు, మరియు యేసు ఈ విధంగా మానవజాతి అంతటికీ శిక్షను చెల్లించి, తన స్వంత మరణం ద్వారా మరణశిక్ష నుండి అందరినీ విడిపించాడు గనుక, తగిన సమయంలో అంటే దేవుడు నిర్ణయించిన సమయంలో, ఆదాము మరియు అతని సంతానమంతా మరణశిక్ష నుండి విడుదల పొందవలసి ఉంది, మరియు క్రీస్తు గొప్ప రాజుగా ఈ లోకంలో తన రాజ్యాన్ని స్థాపించి, దాని ద్వారా మానవాళి నుండి మరణం అనే భారాన్ని, శిక్షను తొలగించి, అప్పుడు సమాధులలో ఉన్న వారందరూ మనుష్యకుమారుని స్వరము విని, మెస్సియ రాజ్యము యొక్క మహిమయుక్తమైన అవకాశాలలోనికి– దేవునితో రాజీ పడటానికి మరియు పతనం యొక్క అన్ని అపరిపూర్ణతల నుండి విడుదల పొందే అవకాశాలలోనికి బయటికి వస్తారు అనేదే సువార్త సందేశం. అటువంటి సువార్తను ప్రకటించడం, యేసు మరణించాడనే వాస్తవం మన ముందు ఉండి మరియు ఆయన పునరుత్థానానికి



ఎటువంటి రుజువు లేకుండా ఉంటే, అది వ్యర్థమైన ప్రసంగం, మూర్ఖపు ప్రసంగం మరియు ప్రజలను వంచించడం అవుతుంది. అటువంటి పరిస్థితులలో ఆ సువార్తను నమ్మడం అంటే మనల్ని మనం మూర్ఖపు అమాయకులుగా ముద్ర వేసుకోవడమే; మరియు మరణించిన క్రీస్తు ద్వారా మన మరణించిన స్నేహితులు ఎప్పుడైనా ప్రయోజనం పొందగలరనే నిరీక్షణను కలిగి ఉండటం అసంబద్ధం.

కాబట్టి, ప్రభువు పునరుత్థానం యొక్క ప్రాముఖ్యతను మరియు సువార్తలోని ప్రతి అంశం ఈ గొప్ప వాస్తవంపై ఎలా ఆధారపడి ఉందో చూసినప్పుడు, పాప క్షమాపణను మరియు భవిష్యత్తు ఆశీర్వాదాన్ని ప్రకటించిన అపొస్తలులు ఎందుకు ప్రతిదీ ఈ వాస్తవంపై ఆధారపడి చెప్పారో మనకు అర్థమవుతుంది; అదేమిటంటే, యేసు మన పాపముల నిమిత్తం మన విమోచన క్రయధనంగా మరణించడమే కాకుండా, మన నీతి స్థాపన లేదా మనలను నీతిమంతులుగా (justification) చేయటం కోసం, మానవ కుటుంబంగా మనపై ఆవరించి ఉన్న–మరణ శిక్ష అనే–ఆ తీర్పు, ఆ అపరాధం మరియు ఆ దండన నుండి మన విముక్తి (deliverance) కోసం ఆయన తిరిగి లేచాడు. అందువల్ల, మన పరలోక తండ్రి మన ప్రభువు పునరుత్థానానికి సంబంధించిన ప్రతి అంశం ఇంత స్పష్టమైన వివరణా, ఇంత సవివరమైన నివేదికా మనకు అందించేలా ఏర్పాటు చేయడంలో ఆశ్చర్యం లేదు; సువార్తికులు (evangelists) విషయాలను అంత సూక్ష్మంగా ఎందుకు నమోదు చేశారోనని ఆశ్చర్యపడనవసరం లేదు, మరియు అపొస్తలుల బోధనలన్నిటిలోనూ దేవుని పట్ల వారి స్వంత విశ్వాసానికి మూలాధారమైన ఈ గొప్ప ప్రాథమిక సత్యాన్ని, అత్యంత ప్రాముఖ్యమైనదిగా సంఘం ముందు ఉంచబడటంలోనూ ఆశ్చర్యం లేదు. ఈ దృక్కోణం నుండి చూస్తే, ఈ ప్రస్తుత

పారం ప్రభువు ప్రజలందరికీ, సదాకాలం పాటు– అంటే విశ్వాస గృహం ఇప్పుడు ఈ సాక్ష్యంపై ఆధారపడిన విశ్వాసం ద్వారా అంగీకరించాల్సిన విషయాలను, ఆ రాజ్యపు బాహ్య ప్రకటనలు (outward manifestations) ధృవీకరించేంత వరకు–అత్యంత ఆసక్తిని కలిగించేదిగా ఉంటుంది.

## మూడవ దినమున ఆయన లేచెను

## HE AROSE ON THE THIRD DAY

యూదుల కాలగణన ప్రకారం నీసాను నెల 14వ తేదీన మన ప్రభువు సిలువ వేయబడటం అనేది వారములోని ఆరవ దినమునకు, అంటే ప్రస్తుతం మనం శుక్రవారమని పిలుచుకునే రోజుకు అనుగుణంగా ఉందని, సాధారణంగా అంగీకరించబడిన– మరియు బలమైన సాక్ష్యములతో నిర్ధారించబడిన– అభిప్రాయముతో మనము ఏకీభవిస్తున్నాము. రికార్డుల ప్రకారం, మన ప్రభువు మధ్యాహ్నం మూడు గంటలకు మరణించారు. కల్వరి అనేది యెరూషలేము గుమ్మము నుండి, దేవాలయము మరియు పిలాతు నివాసము నుండి కొద్ది దూరంలోనే ఉంది. కాబట్టి, మహా సభ లేదా సన్హెడ్రిన్ సభ్యులైన నికోదేము మరియు [అరిమతయియను] యోసేపు, స్పష్టంగా యేసు పట్ల స్నేహపూర్వకంగా ఉన్నప్పటికీ, ఆయన వాదనల [లేదా చెప్పే] సత్యముపై తగినంత నమ్మకం లేక, లేదా ఆయనతో పాటు తమ ప్రాణాలను అర్పించడానికి తగినంత ధైర్యం లేక [ బహిరంగంగా ఆయనకు అనుచరులుగా నిలువలేకపోయిరి.] , ఆయన మరణాన్ని గమనించిన తర్వాత ఆయన అంత్యక్రియలకు అనుమతి పొందడానికి ఎక్కువ దూరం వెళ్ళవలసిన అవసరం లేకపోయింది; మరియు ఆయనను పాతిపెట్టినట్లు భావిస్తున్న సమాధి, సిలువ వేయబడినట్లుగా భావిస్తున్న ప్రదేశానికి అతి సమీపంలోనే (a stone's

throw) ఉంది. అందువల్ల, మన ప్రభువు ఆ రోజు మధ్యాహ్నం సుమారు నాలుగు గంటల సమయంలో, అంటే మన శుక్రవారమునకు సరిపోయే సమయంలో పాతిపెట్టబడ్డారని భావించబడుతుంది. మరుసటి రోజు, దీనిని మనం శనివారం అని పిలుస్తాము, మరియు యూదులు దీనిని ఏడవ రోజు లేదా విశ్రాంతి దినము (Sabbath) అని పిలిచారు, ఇది–యూదుల కాలగణన ప్రకారం–శుక్రవారం సాయంత్రం సూర్యాస్తమయంతో ప్రారంభమై, మనం శనివారం అని పిలుచుకునే రోజు సూర్యాస్తమయంతో ముగిసింది, మరియు మన ప్రభువు పునరుత్థానము వారము (week) యొక్క మొదటి దినమున తెల్లవారుజామున జరిగింది, దీనిని ఇప్పుడు మనం ఆదివారముగా వ్యవహరిస్తున్నాము.

ఈ విధంగా, మన ప్రభువు "మూడవ దినమున" మృతులలో నుండి లేచెను. ఆయన శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల నుండి ఆరు గంటల వరకు, ఆ తరువాతి రాత్రంతా, మరుసటి పగలంతా అనగా శనివారం, మరియు ఆ తరువాతి రాత్రంతా మరణంలో ఉన్నారు; ఆ రాత్రి, యూదుల లెక్క ప్రకారం, వారంలోని మొదటి రోజు యొక్క ముందు భాగంగా పరిగణించబడుతుంది. ఇది పూర్తిగా మూడు పగళ్లు మరియు మూడు రాత్రులు–అంటే డెబ్బై రెండు గంటలు–కాదు, కానీ ప్రభువు తాను మూడవ దినమున మృతులలో నుండి లేస్తానని ప్రకటించినప్పుడు ఆయన ఉద్దేశించినదానికి ఇది సరిపోతుందని మేము నమ్ముతున్నాము. కొంతమంది, మూడు పగళ్లు మరియు మూడు రాత్రులు పూర్తిగా లెక్కించాలని కోరుకుంటూ, మన ప్రభువు గురువారం నాడు సిలువ వేయబడ్డాడని వాదించడానికి ప్రేరేపించబడ్డారు; కానీ, అది కూడా మూడు పగళ్లు మరియు మూడు రాత్రులు–డెబ్బై రెండు గంటలు–పూర్తిగా అవ్వదు. మూడు పూర్తి పగళ్లు మరియు మూడు

పూర్తి రాత్రులు ఉండాలంటే, ప్రభువు బుధవారం నాడే సిలువ వేయబడ్డారని మనం అనుకోవలసి ఉంటుంది. అయితే, సాక్ష్యాలన్నీ అటువంటి ఊహకు విరుద్ధంగా ఉన్నాయి మరియు మన ప్రభువు ప్రస్తావించినట్లుగా మూడు పగళ్లు మరియు రాత్రులలో ప్రతిదానిలో కొంత భాగాన్ని లెక్కించడం అనే అంశానికి, అంటే శుక్రవారమునకే అనుకూలంగా నిర్ణయాత్మకమైన బరువును కలిగి ఉన్నాయి. అయితే, ఈ విషయంలో ఎవరైనా మా కంటే భిన్నమైన అభిప్రాయాన్ని కలిగి ఉంటే, మేము వారితో వాదించము: ఇది అత్యంత స్వల్పమైన విషయం, దీనికి ఎటువంటి ప్రాముఖ్యతా లేదు. మన ప్రభువు ఎంత కాలం మరణించి ఉంటారు అనే దానిపై ఏదీ ఆధారపడి లేదు. ముఖ్యమైన విషయాలు ఏమిటంటే, ఆయన నిజంగా మరణించాలి, ఆయన మరణించారని నిశ్చయంగా తెలిసేంత వరకు ఆయన మరణంలో ఉండాలి, మరియు ఆయన మృతులలో నుండి తిరిగి లేవాలి.

## దేవాలయాన్ని కూల్చివేసి, తిరిగి నిర్మించడం

## DESTROYING THE TEMPLE AND RAISING IT UP

మన ప్రభువు ముందుగానే మాట్లాడుతూ, " ఈ దేవాలయమును పడగొట్టుడి, మూడు దినములలో నేను దానిని మరల లేపుదును" అని చెప్పినప్పుడు–"ఆయన తన శరీరమను దేవాలయమును గూర్చి యీ మాట చెప్పెను." (**యోహాను 2 :2 1** ). అయితే ఆయన ఏ శరీరాన్ని గురించి మాట్లాడారు–మాంస సంబంధమైన శరీరం గురించా?–పాపము నిమిత్తం తాను బలిగా అర్పించుటకు ధరించిన శరీరాన్ని గురించా?, లేక మరణమునకు తాను ప్రతిష్ఠించుకున్న శరీరాన్ని గురించా? మూడవ దినమున లేపబడేది ఆ శరీరమేనని ఆయన ఉద్దేశించారా? ఆ శరీరము ఆయన దేవాలయము

[శాశ్వతమైనది] కాదని, అది కేవలం ఆయన ప్రత్యక్ష గుడారము (tabernacle) [తాత్కాలికమైనది] మాత్రమేనని మేము సమాధానమిస్తున్నాము. మన ప్రభువు పునరుత్థాన శరీరం [శాశ్వతమైనది] యూదులు నాశనం చేసిన శరీరం కాదు, కానీ వారు ఎన్నడూ చూడని ఆత్మ సంబంధమైన శరీరము (spiritual body); అయితే, అది "అకాలమందు పుట్టినట్టున్న" పౌలుకు, దమస్కు మార్గంలో వెళ్తుండగా ప్రత్యక్షపరచబడింది, అప్పుడు యేసు అతనికి "మధ్యాహ్న సమయంలో సూర్యుని కాంతిని మించేలా ప్రకాశిస్తూ" కనిపించారు.



మన ప్రభువు తన శరీరమైన సంఘమును గురించి మరియు దానికి తానే శిరస్సుగా ఉండినట్లుగాను మరియు ఉన్నట్లుగాను మాట్లాడారని భావించడం చాలా సమంజసం. యూదులు శిరస్సును నాశనం చేశారు, మరియు సువార్త యుగమంతటా క్రీస్తు శరీరంలోని వివిధ అవయవాలు "ఆయనతో శ్రమపడాలని," "ఆయనతో కూడా మరణించాలని," "సహోదరుల కోసం తమ ప్రాణాలను అర్పించాలని" పిలువబడ్డారు. యేసు కాలం నుండి ఇప్పటి వరకు ఈ శరీరము నాశనమయ్యే ప్రక్రియలో ఉంది, మరియు అతి త్వరలో, చివరి అవయవం కూడా తనను తాను "మరణం వరకు నమ్మకమైనవానిగా" నిరూపించుకుంటుందని మేము నమ్ముతున్నాము. ఇప్పుడు, ప్రభువు తానే గొప్ప పునాది రాయిగా ఉన్న దేవాలయాన్ని ఎలా

లేపుతారో లేదా నిర్మిస్తాడో మనం చూద్దాం. అపొస్తలుడైన పేతురు ప్రకటించినట్లుగా, ఆయన నమ్మకమైన శిష్యులలో ప్రతి ఒక్కరు ఆ దేవాలయానికి సజీవమైన రాళ్లుగా ఉన్నారు (**1 పేతురు 2:4, 5**). ప్రభువు దృష్టికోణం నుండి కాలాన్ని పరిగణనలోకి తీసుకుంటే–"ప్రభువు దృష్టికి ఒక దినము వెయ్యి సంవత్సరముల వంటిది"–నాలుగు రోజులు గడిచి, ఐదవ రోజు ప్రారంభమైన తర్వాత, లోక లేదా ప్రపంచ కాలమానం ప్రకారం 4161వ సంవత్సరంలో మన ప్రభువు మరణించారు.

దేవాలయమును, అనగా దేవుని సంఘమును నాశనం చేయడం అనేది అక్కడ మూలకు తలరాయి (chief corner stone) ని నాశనం చేయడంతో ప్రారంభమైంది మరియు అప్పటి నుండి అది కొనసాగుతూనే ఉంది–అంటే ఐదవ దినములోని మిగిలిన భాగం, ఆరవ దినము అంతా, మరియు ఇప్పుడు మనం ఏడవ దినము ప్రారంభంలో–"చాలా తెల్లవారుజామున" ఉన్నాము. మరియు ప్రభువు వాగ్దానం ఏమిటంటే, ఈ సమయంలోనే ప్రభువు పునరుత్థానము సంపూర్ణమవుతుంది– "అరుణోదయమున దేవుడు దానికి సహాయము చేయు చున్నాడు." (**కీర్తన 46:5**). కాబట్టి, మనం ఈ విషయాన్ని: ప్రభువు మూడు దినములలో కొంత భాగం మరణంలో ఉండి, ***మూడవ*** దినమున తెల్లవారుజామున లేచారు, అలాగే మొదటి పునరుత్థానము కూడా పూర్తవుతుంది– క్రీస్తు యొక్క పూర్తి శరీరం మూడవ దినమున తెల్లవారుజామున లేపబడుతుందని పరిగణిస్తాము.

ఆ సమయంలో పునరుత్థానము అనే విషయం అపొస్తలులకే వారి మనస్సుకు పూర్తిగా అందని విషయమై ఉన్నదని స్పష్టమవుతోంది. తాను మూడవ రోజున తిరిగి లేస్తానని యేసు ముందే ప్రవచించి ఉన్నాడు, కానీ వారు ఆయన మాటల అంతరార్థాన్ని గ్రహించలేకపోయారు. వారిలో ఒక్కరు కూడా

ఒక్క క్షణం పాటు కూడా ఆయన పునరుత్థానం గురించి ఆలోచించలేదు; బదులుగా, ఆయన శరీరాన్ని లేపనాలతో భద్రపరచడానికి తాము ఏమి చేయగలమో అని మాత్రమే వారు ఆలోచించారు–మరేదైనా ప్రియ స్నేహితుని లేదా సోదరుని లేదా సోదరిని కోల్పోయినప్పుడు వారి భౌతిక కాయం పట్ల తాము చూపించే అదే సానుభూతిని, ప్రేమను ఆయన భౌతిక కాయం పట్ల కూడా చూపించడమే వారి ఏకైక తలంపుగా ఉంది. ఈ విధంగా, విశ్రాంతి దినమున ఏ రకమైన పనినైనా నిషేధించే యూదుల ధర్మశాస్త్రం కారణంగా ఆ రోజున సమాధి వద్దకు వెళ్ళడానికి ఆటంకం ఏర్పడటంతో, ప్రభువు స్నేహితులు, బహుశా అంతకుముందే నిర్ణయించుకున్న ప్రకారం, విశ్రాంతి దినము ముగిసిన తర్వాత–అంటే వారంలో మొదటి రోజున, తెల్లవారుజామున సమాధి వద్దకు గుమిగూడటం లేదా చేరుకోవడం ప్రారంభించారు. గలిలయ నుండి వచ్చిన వారు అనేకులు ఉన్నారు, బహుశా వారు నగరంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న ఇతర స్నేహితుల వద్ద, మరియు బహుశా కొందరు బేతనియలో విడిది లేదా బస చేసి ఉండవచ్చు; అందువల్ల వారు వేర్వేరు మార్గాల్లో వెళ్ళారు. ఆ కథనాలు మారుతూ ఉన్నప్పటికీ, అవి సంపూర్ణ ఏకీభావంతో మరియు అన్నీ సత్యమైనవిగా ఉన్నాయి. అవి ప్రతి రచయిత యొక్క భిన్నమైన దృష్టికోణాల నుండి చెప్పబడ్డాయి మరియు సువార్త రచయితల మధ్య ఎటువంటి ముందస్తు రహస్య ఒప్పందం లేదా కుమ్మక్కు జరగలేదని అవి చూపిస్తాయి కాబట్టి, అవి మనకు నిశ్చయాత్మకమైన సాక్ష్యాలుగా ఉన్నాయి–ఒకవేళ ఆ కథనం కల్పితమైనది లేదా అల్లిన కథ అయి ఉంటే, ఆ విషయాలను సరిగ్గా ఒకే పదాలలో చెప్పడానికి ఖచ్చితంగా ప్రయత్నించి ఉండేవారు, కానీ ఇక్కడ అటువంటి ప్రయత్నం ఏమీ జరగలేదు.

## సత్యానికి వ్యతిరేకమైన వాదనలు బలహీనమైనవి

## ARGUMENTS AGAINST THE TRUTH ARE WEAK

శిష్యులలో ఎవరూ అక్కడికి చేరుకోకముందే, సమాధి వద్ద రోమా కావలిదారులు ఇంకా విధి నిర్వహణలో ఉండగానే, ప్రభువు దూత ఒకరు అక్కడ ప్రత్యక్షమయ్యారు; ఆ సమయంలో భూకంపం వంటి తీవ్రమైన ప్రకంపనలు సంభవించాయి. దాంతో, ఆ కావలిదారులు- లేదా "కాపలాదారులు"- భయంతో దాదాపు మూర్ఛపోయినంత పనై, చనిపోయిన వారి వలె అయ్యారు; అయితే, వెంటనే తేరుకుని, ఆ బాధ్యతను అప్పగించిన ప్రధాన యాజకులకు నివేదికను అందించేందుకు వారు ఆ ప్రదేశం నుండి హుటాహుటిన లేదా వేగంగా వెళ్లిపోయారు. ప్రధాన యాజకులు, తాము నిద్రపోతున్నప్పుడు ఆయన శిష్యులు వచ్చి ఆ దేహాన్ని దొంగిలించారనే నివేదికను ప్రచారం చేయమని వారిని ప్రేరేపించారు, మరియు ఆ తర్వాత చాలా కాలం వరకు ఈ నివేదిక వాడుకలో ఉన్నట్లు స్పష్టమవుతోంది; ఎందుకంటే, "ఈ మాట నేటి వరకు యూదులలో ప్రసిద్ధిగా ఉన్నది" అని మనం చదువుతాము -అంటే ఈ సంఘటన జరిగిన తొమ్మిది సంవత్సరాల తర్వాత, మత్తయి సువార్త వ్రాయబడి ఉండవచ్చని భావించబడుతున్న సమయం వరకు కూడా ఇది ప్రచారంలో ఉంది. సత్యానికి వ్యతిరేకంగా చేసే వాదనలన్నిటిలాగే, ఇది కూడా బలహీనమైనదే, కానీ వాళ్ళు చేయగలిగినంతలో అదే ఉత్తమమైనది లేదా వారు చేయగలిగింది అంత మాత్రమే. తాము నిద్రపోతున్నప్పుడు జరిగిన దాని గురించి చెప్పే మనుషుల సాక్ష్యం ఎంత అవివేకంగా లేదా మూర్ఖంగా ఉంటుందో కదా! ఈ అసత్య వాంగ్మూలానికి లేదా ప్రకటనకు ప్రతిఫలంగా ఆ కావలివారికి లంచం ఇవ్వబడింది; మరియు విధి నిర్వహణలో నిద్రపోయిన రోమా సైనికునికి సాధారణంగా విధించే శిక్ష నుండి రక్షణ మరియు భద్రత వారికి లభిస్తుందనే భరోసా ఇవ్వబడింది; అయితే, అప్పుడు వారు రోమా ప్రభుత్వం తరపున విధి నిర్వహణలో లేరు; వారు కేవలం యాజకుల ప్రయోజనాల కోసం మరియు వారి అభ్యర్థన మేరకు గౌరవార్థకంగా

(complimentary) అందించబడిన కావలివారు మాత్రమే.

ఇంతలో, కావలివారు జరిగిన విషయాలను నివేదించడానికి యాజకుల వద్దకు వెళ్తుండగా, ప్రభువు యొక్క స్నేహితులు ప్రేమతో మరియు సుగంధ ద్రవ్యాలతో, మొదలగు వాటితో అక్కడకు చేరుకోవడం ప్రారంభించారు. ఈ సమూహములోని స్త్రీలు ముందుగా చేరుకున్నారు, మరియు అలా చేయడం ద్వారా వారి హృదయాలలోని ప్రేమను మరియు సానుభూతిని ఎల్లప్పటికీ ధృవీకరించారు లేదా శాశ్వతంగా చాటిచెప్పారు, మరియు ఆ క్రమంలో, తమ స్త్రీ జాతిని గౌరవించారు, అంతేకాదు, కీర్తింపజేశారు. మన పాఠంలో ప్రస్తావించబడిన ఆ ముగ్గురి గురించి, అప్పటి నుండి అన్ని దేశాల కవులు ఎంతో గొప్పగా కీర్తించారు.

ఒకరు ఇలా రాశారు:-



"ముగ్గురు స్త్రీలు తెల్లవారుజామున
నెమ్మదిగా సాగుతూ,
చీకటి కమ్మిన మార్గములో
జాగ్రత్తగా నడచుచూ,
యోసేపు సమాధి, తోట ఉన్న
చోటికి చేరుకున్నారు.

"వారి ప్రతి హృదయంలో
ఉప్పొంగిన ప్రేమతో,
మునుపెన్నడూ అక్కడ [సమాధుల
దగ్గర] ఉంచబడని విధంగా,
అంతటి సుగంధ ద్రవ్యాల భారాన్ని
మోశారు.

"నేటికీ ఇంట్లో గానీ, బయట గానీ [ఎక్కడ ఉన్నా]
బోళమును మోసేవారిగా ఉంటూ–
పవిత్రులైన స్త్రీలు ఎన్నో మార్గాలలో నడిచారు, [జీవితంలో
ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారు]
దేవునికి అర్పించడానికి కానుకలు మోస్తూ! [దేవునికి
ప్రేమతో, భక్తితో సేవ చేస్తూ]

"అరుదైన కానుకలు, వాటి అమూల్యమైన విలువ
ఈ ఒక్క ఆలోచన ద్వారానే నిర్ణయించబడింది:
వారి సుగంధ ద్రవ్యాలు క్రీస్తు కోసం నలగగొట్టబడ్డాయి."

ఆ ఉదయమున ప్రారంభమై, మన ప్రభువు ఆరోహణంతో ముగిసిన ఆ నలభై రోజుల కాలంలో, ఆయన గరిష్టంగా పదకొండు సార్లు ప్రత్యక్షమయ్యారు; కొన్నిసార్లు ఒకరికి, మరికొన్నిసార్లు మరొకరికి మరియు ఒక సందర్భంలో అయితే ఒకేసారి ఐదువందల మందికి పైగా సహోదరులకు ప్రత్యక్షమయ్యాడు. పదకొండు సార్లు అనడానికి బదులుగా కేవలం ఏడు సార్లు మాత్రమే జరిగి ఉండవచ్చునని, మరియు మిగిలిన నాలుగు నమోదులు ఆ ఏడు ప్రత్యక్షతలలోని నాలుగింటిని వివరించడంలో ఉన్న వ్యత్యాసాలు మాత్రమే అయి ఉండవచ్చని భావించడం చాలా సహేతుకం.

## "ఆయన తిరుగులేని నిదర్శనాల ద్వారా తనను తాను ప్రత్యక్షపరచుకొనెను."

## "HE SHOWED HIMSELF BY INFALLIBLE PROOFS."

మన ప్రభువు మొట్టమొదట మగ్దలేనే మరియ కు ప్రత్యక్షమయ్యారు,

ఆమె నుండే ఆయన ఏడు దయ్యాలను వెళ్ళగొట్టారు మరియు ఆ సమయం నుండి ఆమె మన ప్రభువు యొక్క అత్యంత ఆసక్తి గల అనుచరులలో ఒకరు అయ్యారు. ఆమె చాలా క్షమించబడింది; ఆమె ఎంతో ప్రేమించింది, మరియు ఆమె ప్రేమ ఆమెను తెల్లవారుజామునే సమాధి యొద్దకు తీసుకు వచ్చింది. బహుశా, మగ్దలేనే మరియ సమాధి యొద్దకు చేరుకున్న స్త్రీలలో మొదటి వ్యక్తి, మరియు యేసు సమాధిలో లేడని కనుగొన్న వెంటనే, ఆ విషయాన్ని యోహానుకు మరియు పేతురుకు తెలియజేయడానికి ఆమె త్వరపడి వెళ్ళింది. తిరిగి సమాధి వద్దకు చేరుకున్నప్పుడు, అప్పటికే ఇతర స్త్రీలు అక్కడికి వచ్చి వెళ్ళిపోయిన తర్వాత ఆమె బహుశా అక్కడికి చేరుకుంది, మరియు ఆమె ఇంకా సమాధికి సమీపంలో [అక్కడే] ఉన్నప్పుడు, **యోహాను 20:11–18** లో వివరించినట్లుగా, యేసు అందరికంటే ముందుగా ఆమెకే ప్రత్యక్షమయ్యారు.



ఆ తదనంతరం, విశ్వాస కుటుంబానికి ఆ వార్తను తెలియజేయడానికి వెళ్తున్న మార్గంలో, ప్రభువు ఆ ఇతర స్త్రీలను కలిశారు. ఆయన వారిని ఉద్దేశించి, "మీకు జయము!" అని పలికారు, ఇది గ్రీకు భాషలో సాధారణమైన పలకరింపు,

ముఖ్యంగా "సంతోషించుడి లేదా ఆనందించండి!" అని సూచిస్తుంది. వారు ఆయన ఎదుట సాగిలపడి, ఆయనను ఆరాధించి, ఆయన పాదాలను పట్టుకున్నారు, మరియు ఇకపై తమను ఆయన నుండి ఏదీ వేరు చేయకూడదనే భయంతో ఉన్నట్లు కనిపించారు. అయితే, మన ప్రభువు వారికి సహోదరుల పట్ల ఉన్న బాధ్యతను గుర్తుచేశారు–అదేమిటంటే, ఆయన పునరుత్థానం గురించిన శుభవార్తను వారు అందరికీ చాటిచెప్పాలి. మనము ప్రభువును కనుగొని, సత్యాన్ని గ్రహించిన తర్వాత, ఆ సత్యానికి సేవ చేయడానికి అనుమతించబడటం మనకు లభించిన గొప్ప భాగ్యం, మరియు మన హృదయాల సంతోషానికి కారణమేమిటో ఇప్పటికీ తెలియని మన సహోదరుల పట్ల మనకు ఒక గొప్ప కర్తవ్యం ఉందనే అదే పాఠం మనకు కూడా బోధపడుతుంది. మనము సత్యాన్ని కేవలం మన హృదయాలకు మాత్రమే హత్తుకుని ఉంచుకోవాలని అనుకోకూడదు, కానీ అది ఇతరుల కోసం కూడా అని గుర్తుంచుకోవాలి, మరియు దానిని వారికి పంచిపెట్టడంలో ఆనందాన్ని పొందాలి. ఈ విధంగా, ప్రభువుకు మరియు విశ్వాస కుటుంబమునకు సేవ చేసేవాడు నిశ్చయముగా అంతమందు గొప్ప ఆశీర్వాదాన్ని పొందుతాడు.

మన ప్రభువు యొక్క సందేశం ఏమిటంటే, ఆయన మరల గలిలయలో తన శిష్యులను కలుస్తానని వారికి తెలియజేయడమే. ఆ విధంగా, యెరూషలేము పరిసరాలలో ఐదు లేదా ఆరు సార్లు ప్రత్యక్షమైన తర్వాత , మన ప్రభువు తన అనుచరులకు దర్శనమివ్వడం విరమించుకున్నారు, దాంతో వారు తమ స్వస్థలమైన గలిలయకు తిరిగి వెళ్ళారు, అక్కడ ఆయన తాను వాగ్దానం చేసినట్లుగానే వారిని కలిశారు. మన ప్రభువు పరిచర్యలో ఎక్కువ భాగం గలిలయలోనే గడిచిందని మరియు విశ్వాసులలో అత్యధికులు గలిలయ ప్రాంతానికి చెందినవారని మనము గుర్తుంచుకోవాలి. విశ్వాస కుటుంబానికి

చెందిన వారందరికీ మన ప్రభువు పునరుత్థానాన్ని గూర్చి సాక్ష్యమిచ్చే అవకాశం ఏదో ఒక రూపంలో లభిస్తుందని ఆశించవచ్చు, అందుకే, గలిలయలో జరిగిన ఆ తర్వాతి ప్రత్యక్షతలలో ఒకదాని గురించి అపొస్తలుడైన పౌలు మనకు ఇలా తెలియజేస్తున్నారు: "మన ప్రభువు ఒకే సమయంలో ఐదువందల మందికి పైగా సహోదరులకు కనిపించారు; వీరిలో ఎక్కువమంది నేటికీ (అపొస్తలుడు ఈ మాటలు వ్రాస్తున్న సమయానికి) సజీవులుగానే ఉన్నారు, అయితే కొందరు మాత్రం నిద్రించారు లేదా మరణించారు." **–1 కొరింథీయులకు 15:6**.

మన ప్రభువు మృతులలో నుండి తిరిగి లేచారనే వాస్తవానికి సంబంధించి, ఆయన తన అనుచరులకు ఇచ్చిన వివిధ ప్రత్యక్షతల వెనుక ఉన్న రెండు ముఖ్య ఉద్దేశ్యాలను మనం జాగ్రత్తగా గమనించడం అవసరం. మొదటిది ఏమిటంటే, గత సంవత్సరాల పరిచయంలో వారు ఆయనను ఎరుగున్నట్లుగా, ఆయన ఇకపై భూసంబంధమైన నిబంధనలకు (Earthly conditions) లోబడి లేరని, కానీ ఇప్పుడు ఇతర ఆత్మ సంబంధమైన జీవుల వలె, గాలి వలె అదృశ్యంగా, రహస్యంగా రాగలరని మరియు వెళ్ళగలరని నిరూపించడమే. అన్ని ఆత్మసంబంధమైన జీవుల వలె ఆయన ఇప్పుడు మహిమతో నిండి ఉన్నారు. అపొస్తలుడు, సంఘములోని జయించువారి (Overcomers) పునరుత్థానము గురించి **1 కొరింథీయులకు 15:51, 52** లో వివరిస్తున్నారు, మరియు మన పునరుత్థానంలో మనం ప్రభువు వలె ఉంటామని, ఆయన ఉన్న రీతిలోనే ఆయనను చూస్తామని మరియు ఆయన మహిమలో పాలుపంచుకుంటామని లేఖనాధారమైన హామీ ఉంది. మన పునరుత్థానం వాస్తవానికి ఆయన పునరుత్థానంలో, అంటే మొదటి పునరుత్థానంలో ఒక భాగమేనని లేఖనాలు మనకు భరోసా ఇస్తున్నాయి; మహిమాన్వితమైన క్రీస్తుకు శిరస్సుగా ఉన్న యేసు, మరణాధికారం నుండి లేపబడి, తన మరణానంతరం

మూడవ దినమున మహిమపరచబడ్డారని; అలాగే క్రొత్త యుగపు తెల్లవారుజామున, సంఘం ఆయన పునరుత్థానంలో పాలుపంచుకుంటూ, ఆయన స్వరూపంలో మరణం నుండి బయటకు వస్తుందని అవి తెలియజేస్తున్నాయి.–**ఫిలిప్పీయులకు 3:10**.

## మన ప్రభువు పునరుత్థాన మార్పు

## OUR LORD'S RESURRECTION CHANGE

ఇది సత్యమే అయినందున, మన ప్రభువు తన ఆత్మ శరీరాన్ని పొందినది ఆయన పునరుత్థాన సమయములోనేనని, ఆ తర్వాతి కాలం కాదని మనకు తెలుసు; అపొస్తలుడు ప్రకటించినట్లుగా: "ఆయన శరీర విషయములో చంపబడి, ఆత్మ విషయములో బ్రతికించబడెను (సజీవుడుగా చేయబడెను)." మన ప్రభువు యొక్క అవమానము (humiliation) మరియు ఆయన పునరుత్థానమునందు ఆయనకు కలిగిన తదుపరి హెచ్చింపు గురించి మాట్లాడుతూ, మన ప్రభువు తండ్రితో తనకు ఉన్న మహిమను విడిచిపెట్టి, మనుష్యునిగా తన్ను తాను తగ్గించుకున్నారని మరియు తగిన కాలమందు ఆయన మరణము వరకు, అనగా సిలువ మరణము పొందునంతగా తన్ను తాను తగ్గించుకున్నారని అపొస్తలుడు మనకు నిశ్చయపరుస్తున్నాడు– "అందుచేతను దేవుడు ఆయనను అత్యధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను." హెచ్చింపు ఆయన పునరుత్థాన మార్పునందు ఆయనకు కలిగింది. ఆయన విషయంలో ఇది అప్పుడు నిజమైంది, తగిన కాలంలో ఆయన శరీరంలోని సభ్యులందరి విషయంలో కూడా ఇది నిజమవుతుంది, అదేమిటంటే ఆయన బలహీనతలో విత్తబడ్డారు, శక్తితో లేదా బలమైనదిగా (power) లేపబడ్డారు, ప్రకృతి సంబంధమైన (జంతు, మానవ సంబంధమైన) శరీరముగా విత్తబడి, ఆత్మ సంబంధ శరీరముగా లేపబడును.

మన ప్రభువు యొక్క ఈ ఆత్మ సంబంధమైన శరీరము, ఆయన పునరుత్థానమైన క్షణంలో ఎంత మహిమతో నిండి ఉందో, ఆ తర్వాత కాలంలోనైనా లేదా ఇప్పుడు కూడా అంతే మహిమతో ఉంది. ప్రభువుతో ఏకీభవించి ఉన్న ఆత్మ సంబంధమైన జీవులకు క్రమబద్ధంగా అనుగ్రహించబడిన అన్ని అధికారాలను ఇది కలిగి ఉంది. ఆయన మునుపటి వలె కేవలం మనుష్యుడైన క్రీస్తు యేసు మాత్రమే కాదు, కానీ ఇప్పుడు మహిమ గల ప్రభువుగా ఉన్నారు. అందువల్ల, ఆయన తన శిష్యులతో ప్రత్యక్షంగా గానీ,



పరోక్షంగా గానీ అనుసంధానమవ్వగలిగారు; లేదా మండుతున్న పొదలో అగ్నిజ్వాల వలె గానీ, అబ్రాహాముకు ఇతరులతో కలిసి కనిపించినట్లుగా ఒక బాటసారి వలె గానీ, లేక ఆయనకు సరైనదనిపించే మరే ఇతర రూపంలోనైనా గానీ ఆయన దర్శనమివ్వగలిగారు. తరువాత, తార్సువాడైన సౌలుకు మెరుపు వలె ప్రకాశిస్తూ కనిపించిన మహిమాన్వితమైన వ్యక్తి ఆయనే, రోమా కావలివారు భయపడి పారిపోయినప్పుడు దేవదూత ఏ విధంగా కనిపించాడో అదే విధంగా ఆయన కనిపించారు.

అయితే కొందరు, ఆయన స్త్రీలకు మరియు అపొస్తలులకు అదే మహిమాన్విత రీతిలో, ప్రకాశవంతమైన రూపంతో ఎందుకు ప్రత్యక్షం కాలేదు?

అని ప్రశ్నించవచ్చు. అలా చేసి ఉంటే, ఆయన ఉద్దేశించిన ప్రధాన లక్ష్యానికే అది ఆటంకం కలిగించేదని మేము సమాధానమిస్తున్నాము. అప్పుడు [ ఆ సమయమున] పరిశుద్ధాత్మ ద్వారా జన్మించని మరియు తత్ఫలితంగా ఆత్మ సంబంధమైన విషయాలను అర్థం చేసుకోలేని (**1 కొరింథీయులకు 2:14**) ఆయన అనుచరులు–ఒక దేవదూతలా తేజరిల్లుతున్న ఆ వ్యక్తి, కేవలం మూడు రోజుల క్రితమే తాము సిలువపై వ్రేలాడటం చూసిన ప్రభువైన యేసు అని వారు ఎలా అర్థం చేసుకోగలిగేవారు? ఒకవేళ వారు ఏదో ఒక రీతిలో ఆ రెండింటిని [ ఆ మహిమ గల రూపాన్ని మరియు ప్రభువైన యేసును] ముడిపెట్టగలిగినప్పటికీ, ఆ తర్వాతి కాలం నుండి ఇతరులకు ఎటువంటి ఆధారాలు ఉండేవి? సమాధి నుండి మన ప్రభువైన యేసు దేహమును తొలగించడం అనేది ఆ కాలంలోని శిష్యుల విశ్వాసానికి, మరియు వారి మాట ద్వారా అప్పటి నుండి ఆయనను నమ్మే వారందరికీ చాలా అవసరమైన విషయం, అలాగే ఆయన మృతులలో నుండి సజీవుడుగా ఉన్నారనే ప్రత్యక్షతలు కూడా వీరందరికీ అవసరమే. మన ప్రభువు ఇచ్చిన సూచనలు, ప్రవచనాల గురించి ఆయన ఇచ్చిన వివరణలు మరియు ఆ సమయంలో వాటిని ఆయన తనకు తానుగా వర్తింపజేసుకోవడం, విశ్వాసానికి ఒక బలమైన పునాదిగా ఉండటానికి అవసరమై ఉన్నాయి. ఆ కార్యాలు నిర్వహించబడిన రీతి కంటే మరే ఇతర రీతిలోనూ ఈ ఉద్దేశ్యాలు ఏవీ అంత చక్కగా నెరవేర్చబడి ఉండేవి కావు. [ మగ్దలేనే] మరియకు మన ప్రభువు మొదటిసారి ఒక తోటమాలిగా కనిపించారు. ఆమె ఆయనను గుర్తించలేదు; ఆయన వస్త్రములుగానీ లేదా ఆయన ముఖరూపముగానీ ఆమె అంతకు ముందు చూసినట్లుగా లేదా అంతకు ముందు గుర్తించినట్లుగా లేవు. ఆయన వస్త్రములు రోమా సైనికుల మధ్య పంచుకోబడ్డాయి, ఆయన సమాధి వస్త్రములు ఇంకా సమాధిలోనే ఉన్నాయి, ఆమె చూసిన ఆ దేహము ఒక ప్రత్యేకమైనది మరియు ఆయన

ధరించిన వస్త్రములు ఈ ప్రత్యేక సందర్భము కొరకు సిద్ధపరచి, ఉపయోగించబడిన ప్రత్యేకమైన వస్త్రములు. ఆమె గుర్తించగలిగిన స్వరంతో ఆయన మాట్లాడేంత వరకూ, ఆమె తన ప్రభువును గుర్తించలేకపోయింది.

ఆ దినమందే, ఎమ్మాయు మార్గంలో వెళ్తున్న ఇద్దరు శిష్యుల విషయంలో కూడా ఇదే జరిగింది. యేసు వారితో కలిసి నడిచారు, కానీ వారు ఆయనను గుర్తుపట్టలేదు; ఆయన వస్త్రములు వేరుగా ఉన్నాయి, ఆయన ముఖరూపము వేరుగా ఉంది, వారు ఆయన చేతులలో గానీ లేదా ఆయన పాదములలో గానీ మేకుల గుర్తులను చూడలేదు. వారు ఆయనను, " ఈ ప్రాంతములకు నీవు పరదేశివా [కొత్తవాడివా]?" అని అడిగారు. ఆయన ఆ అవకాశాన్ని ఉపయోగించుకుని, తన గురించి ఉన్న ప్రవచనాలను వారితో ప్రశాంతంగా, ఉద్దేశపూర్వకంగా మరియు జాగ్రత్తగా చర్చించారు; వాటిని వారికి ఎంతో శక్తివంతంగా, స్పష్టంగా వివరించారు, ఎంతగానంటే–యేసు



మృతులలో నుండి లేవవలసి ఉన్నాడని స్త్రీల ద్వారా తాము విన్న ఆ మాటలు నిజమే కావచ్చు అనే ఆలోచనతో వారి హృదయాలు వారిలో మండుతూ వచ్చాయి. మన ప్రభువు వారి కళ్ళముందు నుండి అదృశ్యం కావడానికి సిద్ధమయ్యే వరకు తన గుర్తింపును వారికి వెల్లడి చేయలేదు. ఆయన అదృశ్యమైనప్పుడు, ఆయన మాంసము (flesh) మరియు ఆయన వస్త్రాలు కూడా అదృశ్యమయ్యాయి. అదే రోజు సాయంత్రం యెరూషలేములోని మేడ గదిలో తలుపులు మూసి ఉండగా, అక్కడ ఉన్న శిష్యుల సమూహానికి ఆయన ప్రత్యక్షమయ్యారు. వారు నిస్సందేహంగా ఆ రోజు మరియు అంతకుముందు రోజు జరిగిన సంఘటనల గురించి మాట్లాడుకుంటూ ఉన్నప్పుడు, అకస్మాత్తుగా, యేసు వారి మధ్య ప్రత్యక్షమయ్యారు. ఆయన ప్రత్యక్షమయ్యారు–అంటే, ఒక ఆత్మ స్వరూపుడైన ఆయన, వారి మధ్యకు వచ్చి అక్కడ మాంసము (f l e s h ), ఎముకలు మరియు వస్త్రములతో కూడిన సంపూర్ణ దేహాన్ని ధరించారు. ఆయన ఇది ఎలా చేయగలిగారు అని ఎవరైనా అడుగుతారా? మేము దీనికి సమాధానం చెప్పలేము, అయితే నీటిని ద్రాక్షారసముగా మార్చిన అద్భుతాన్ని ఎవరు అర్థం చేసుకోగలరో, వారు తలుపులు మూసి ఉండగా మేడగదిలో మన ప్రభువు ప్రత్యక్షమవడాన్ని కూడా అంతే సులభంగా అర్థం చేసుకోగలరు; మరియు ఆ సంభాషణ తర్వాత, ఆయన మాంసము (flesh), ఎముకలు, వస్త్రములు–అన్నీ కూడా వారి కళ్లెదుట నుండి అంతే రహస్యంగా ఆయన ఎలా అదృశ్యమయ్యారో కూడా అర్థం చేసుకోగలరు; అప్పుడు కూడా తలుపులు మూసే ఉన్నాయి మరియు యూదుల భయము చేత నిస్సందేహంగా జాగ్రత్తగా గడియ లేదా అడ్డుకట్టలు వేసి ఉంటారు, ఎందుకంటే ప్రభువును మరణం వరకు వెంటాడిన ఆ ద్వేషం ఇప్పుడు ఆయన అనుచరుల మీద కూడా పడుతుందని వారు ముందుచూపుతో అలా చేసి ఉంటారు.

# అవిశ్వాసివి కాక విశ్వాసివై ఉండుము

## BE NOT FAITHLESS, BUT BELIEVING

బహుశా ఒక వారం గడిచాక–మళ్ళీ, వారంలోని మొదటి దినమున–అదే మేడగదిలో మరొకసారి ఆయన ప్రత్యక్షత సంభవించింది. తోమా అక్కడ ఉన్నాడు: అతను మునుపటి సందర్భంలో లేడు కాబట్టి, ఇతరుల సాక్ష్యాన్ని అతను నమ్మలేకపోయాడు. తోమా తన సందేహాలను ఎంతో బలంగా వ్యక్తపరిచాడు మరియు ఇతరులు చాలా సులభంగా నమ్మేశారని పట్టుబట్టాడు, అయితే, అతను ఇతరులతో కలిసి ఉన్నప్పుడు యేసు అతనికి ప్రత్యక్షమై, తన వేలిని మేకుల గుర్తులలో ఉంచమని కోరినప్పుడు అతను చివరకు సంతృప్తి చెందాడు. మూడు రోజుల క్రితం సిలువపై వేలాడిన మన ప్రభువు శరీరంలోని మేకుల గుర్తులలోకి, తోమా నిజంగానే చూసి, తన వేలును ఉంచాడా? మేము లేదనే సమాధానమును ఇస్తాము; ఆ మాంసము మరియు ఎముకలతో కూడిన శరీరం తలుపులు మూసి ఉండగా లోపలికి ప్రవేశించలేదు. మేడగదిలో



ప్రత్యక్షమైన ఆ శరీరం ఒక భౌతిక రూపం (materialization)–అది నిజమైన మాంసము, నిజమైన ఎముకలతో కూడినది, అందుకే మన ప్రభువు వారితో "నన్ను తాకి చూడండి; మీరు చూస్తున్నట్లుగా లేదా నాకున్నట్లుగా ఆత్మకు మాంసమును ఎముకలును ఉండవు" అని అన్నారు. వారు చూసింది ఆత్మ సంబంధమైన శరీరాన్ని కాదు, వారు చూసింది నిజమైన మాంసము మరియు ఎముకలను. ఆత్మ స్వరూపుడైన ఆయన [కంటికి కనిపించని రూపం] వారి కళ్ళకు కనిపించకుండా దాగి ఉన్నారు; ఆయన వారి మధ్య ఈ మాంసము మరియు ఎముకలతో కూడిన శరీరాన్ని, అలాగే వస్త్రాలను కూడా అక్కడే సృష్టించుకుని ధరించారు.

మాంసమును మరియు ఎముకలను సృష్టించే ప్రభువు శక్తిని ఎవరైతే వ్యతిరేకిస్తారో లేదా సందేహిస్తారో, వారికి వస్త్రాల విషయంలో కూడా అంతే చిక్కు ఎదురవుతుంది; ఎందుకంటే, తలుపులు మూసి ఉన్న ఆ గదిలో, వస్త్రాలను సృష్టించడం కంటే శరీరాన్ని సృష్టించడం కష్టమని ఎవరు చెప్పగలరు? మాంసమును మరియు ఎముకలను గాలిలో కలిపి మాయం చేయడం కంటే, వస్త్రాలను గాలిలో కలిపి మాయం చేయడం సులభమని ఎవరు చెప్పగలరు? [రెండూ ఒకే విధమైన అద్భుతాలు; ఇవి మనుషులకు అసాధ్యం – కానీ దేవునికి సులభమే] ఈ పనులు చేసే శక్తి మనకు సహజమైనది కాదు, అలాగే మనం ఈ విషయాన్ని పూర్తిగా గ్రహించలేము కూడా. ప్రస్తుతం మనం అద్దంలో అస్పష్టంగా చూస్తున్నాము, కానీ త్వరలోనే మన ప్రభువు నిరంతరం చేస్తున్న అద్భుతమైన కార్యాలను ఆయన ఎలా చేయగలరో లేదా చేయగలుగుతున్నారో మనం అర్థం చేసుకుంటాము. మన చుట్టూ ప్రకృతిలోను, ప్రతిరోజూ జరుగుతున్న సంఘటనలలోను మనం అద్భుతాలను చూడటం లేదా? గోధుమ గింజ [ను చూడండి]–ఆ చిన్న గింజ నుండి కాండము, మొలక,

మొక్క మరియు గింజలతో నిండిన వెన్ను ఎలా రావడం సాధ్యం? అది ఒక అద్భుతం—అది సాధించడం మన శక్తికి పూర్తిగా అతీతమైనది [మనం చేయలేనిది] మరియు దానిని అర్థం చేసుకోవడం కూడా మన శక్తికి మించిన విషయం [మనం అర్థం చేసుకోలేనిది]. మనము ఒక గోధుమ గింజను తయారు చేయవచ్చు, దానికి అవసరమైన వివిధ మూలకాలను లేదా పదార్థాలను కలపవచ్చు మరియు ఒక గోధుమ గింజ ఏ ఆకారంలో ఉంటుందో ఆ ఆకారాన్ని వాటికి ఇవ్వవచ్చు; కానీ, మనము తయారు చేసిన గింజ, ప్రకృతి ప్రసాదించే గింజలాగే విశ్లేషించబడినప్పటికీ, అది మొలకలను బయటకు పంపదు లేదా మొలకలు వేయదు, దానికి కాండము ఉండదు మరియు అది ఎటువంటి ధాన్యాన్ని పండించదు.

## "ఆయన శరీరము కుళ్ళిపోలేదు"

## "HIS FLESH SAW NOT CORRUPTION"

యేసు యొక్క సహజ శరీరం—అంటే పొడవబడిన ఆ శరీరం—ఏమైపోయిందో చెప్పడం మన పని కాదు. అది కుళ్ళిపోలేదని తప్ప మరే వివరాలను దాని గురించి దేవుడు వెల్లడి చేయలేదు. అయితే, అది ఎక్కడ ఉన్నది? మనకు తెలియదు; కానీ, మోషే శరీరాన్ని ఎవరూ కనుగొనలేనట్లుగా దాచిపెట్టిన ఆయన, అదే విధంగా, యేసు శరీరాన్ని కూడా దాచిపెట్టగలరు (**ద్వితీయోపదేశకాండము 34:5,6**). భవిష్యత్తు కాలమంతటికీ లోకము కొరకు జరిగిన ఈ మొత్తం లావాదేవీ యొక్క సత్యానికి సాక్ష్యముగా లేదా నిదర్శనముగా యేసు యొక్క కుళ్ళిపోని ఆ దేహమును ప్రభువు ఇంకా బయలుపరచవలసి ఉందేమోనని, ఎవరైనా చెప్పగలరా? ఇశ్రాయేలీయులు తిన్న మన్నా విశ్రాంతి దినమున తప్ప, రెండవ రోజున కుళ్లిపోయేదని మనకు గుర్తుంది; అయితే, అరణ్యములో జరిగిన ఆ గొప్ప అద్భుతానికి సాక్ష్యముగా

లేదా జ్ఞాపకార్థముగా ఆ మన్నా ఉన్న ఒక బంగారు పాత్ర నిబంధన మందసములో అక్షయముగా లేదా కుళ్లిపోకుండ భద్రపరచబడిందని కూడా మనము గుర్తుంచుకోవాలి. అయితే, పరలోకము నుండి దిగివచ్చిన ఈ జీవాహారము గురించి మనము ఏమి చెప్పాలి, ఇది కూడా మన్నాతో పోల్చబడింది కదా? యేసు శరీరాన్ని ఒక సాక్ష్యముగా భద్రపరచడానికి ప్రభువుకు [దేవునికి] సమానమైన సామర్థ్యం లేదా? మరియు ఇతర మాంసపు శరీరాలు కుళ్ళిపోయే స్వభావం కలిగి ఉన్నప్పటికీ, ఈ శరీరం అక్షయముగా లేదా కుళ్ళిపోకుండా భద్రపరచబడలేదా? లేఖనాలలో ఒక నిర్దిష్టమైన వాక్యం; "తాము పొడిచిన వాని తట్టు వారు చూచెదరు" అని **జెకర్యా 12:10** లో వ్రాయబడి ఉన్న ప్రకారం, ఈ శరీరమే– ఈటె మరియు మేకుల గుర్తులు కలిగినది– అదే, భవిష్యత్తులో ప్రదర్శించడానికి ఎక్కడో భద్రపరచబడిందని సూచిస్తున్నట్లు కనిపిస్తుంది.

ప్రభువు యొక్క మొదటి ఐదు ప్రత్యక్షతలు స్పష్టంగా ఆయన ఉన్న నలభై రోజుల లోని మొదటి ఎనిమిది రోజులలోనే సంభవించాయి. ఆ విధంగా, ఎటువంటి ప్రత్యక్షత లేని సుదీర్ఘ నిరీక్షణ కాలం ఏర్పడింది, మరియు అపొస్తలులకు ఆ పరిస్థితిని గురించి ఆలోచించడానికి మరియు చర్చించడానికి పుష్కలమైన సమయం దొరికింది. వారిలో అత్యధికులు గలిలయకు చెందినవారే కాబట్టి, ఎనిమిదవ రోజున మన ప్రభువు చివరిసారిగా ప్రత్యక్షమైన తర్వాత, వారు బహుశా యెరూషలేము పరిసర ప్రాంతాలలో రెండు వారాలకు మించి ఉండి ఉండకపోవచ్చు; బదులుగా, తాము తమ గురువును (Master) మళ్ళీ చూడగలమో లేదో అని, లేదా ఇంటికి తిరిగి వెళ్లే ప్రయాణంలో గానీ, లేక గలిలయలో మరేదైనా మేడగదిలో సమావేశమైనప్పుడు గానీ ఆయన తమకు మళ్ళీ ప్రత్యక్షమవుతారో లేదో అని మదిలో మథనపడుతూనే వారు తమ

స్వగృహాలకు పయనమయ్యారు. ఆయన తమకంటే ముందే గలిలయకు వెళ్లి, అక్కడ వారిని కలుసుకుంటారని, స్త్రీల ద్వారా తమకు పంపబడిన సందేశాన్ని వారు బహుశా గుర్తుంచుకుని ఉండవచ్చు.

మన ప్రభువు మరియు వారు తరచుగా సందర్శించిన పాత పరిచయమున్న ప్రాంతాలలో మరికొంత కాలం వేచి ఉన్న తర్వాత, వారి జీవితాల్లోని ఆచరణాత్మకమైన వ్యవహారాలు లేదా జీవన అవసరాలు వారిపై ఒత్తిడి చేయడం ప్రారంభించాయి. సీమోను పేతురు తాను తిరిగి చేపలు పట్టే వృత్తిలోకి వెళ్తున్నానని మొదటగా ప్రకటించాడు, గతంలో అదే వృత్తిలో అనుభవం ఉన్న ఇతర అపొస్తలులు కూడా అతనితో కలిశారు; యేసు వారిని అపొస్తలులుగా పిలవకముందు, అంటే సుమారు రెండు సంవత్సరాల క్రితం ఉన్న పాత భాగస్వామ్య వ్యవస్థ మళ్లీ ఏర్పడినట్లయింది. మన ప్రభువు ముందుగానే ఊహించిన పరిస్థితి ఇదే, మరియు ఆయన పునరుత్థానము తర్వాత పరలోకానికి ఆరోహణము కావడానికి ముందు నలభై రోజులు ఇక్కడే గడపడం వెనుక ప్రధాన ఉద్దేశం- ప్రస్తుతం ఎంతగానో అవసరమైన ఈ పాఠాలనే బోధించడమేనని మేము విశ్వసిస్తున్నాము. వారు ఎంత నిరుత్సాహపడతారో ఆయనకు తెలుసు; గతంలో వారు ఊహించిన రాజ్యపు ఆశలు మరియు అవకాశాలన్నీ, ఈ కొత్త పరిస్థితులలో అస్పష్టంగా (vague) మరియు అగోచరంగానూ (indistinct) కనిపిస్తాయని, మరిన్ని సూచనలు లేకుండా తన అనుచరులు ఆయన ఉద్దేశించిన పనిని చేయడానికి సిద్ధంగా ఉండలేరని ఆయనకు తెలుసు. ఆ వారాలన్నింటిలోనూ ఆయన ఆత్మ స్వరూపుడిగా, అదృశ్యంగా వారి చెంతనే ఉన్నారు; ఆయన వారి ప్రశ్నలను, వివరణలను, సలహాలను మరియు ముగింపులను లేదా నిర్ధారణలను విన్నారు మరియు గమనించారు, అలాగే సరైన సమయంలో సరైన పాఠాలను నేర్పించడానికి సిద్ధంగా ఉన్నారు.

# “నీవు నన్ను వీటన్నిటికంటే ఎక్కువగా ప్రేమిస్తున్నావా?”

# "LOVEST THOU ME MORE THAN THESE?”

చేపల వ్యాపార భాగస్వామ్యం సాగడానికి మరియు ఒక కొత్త ప్రారంభం జరగడానికి ప్రభువు అనుమతించారు. ఆ రాత్రంతా వారు కష్టపడినా వారికి ఏమీ చిక్కలేదు; నిస్సందేహంగా, ఆధ్యాత్మిక విషయాలలోనే కాక, లౌకిక విషయాలలో కూడా వైఫల్యమే తమను వెంటాడుతోందని భావించి, వారు మరింతగా నిరుత్సాహపడ్డారు. అనుకూలమైన సమయం ఆసన్నమైంది, మరియు యేసు–వేరొక రూపంలో, మాంసపు శరీరంతో మరియు వస్త్రములతో, అది ఆయన స్వంత మాంసము మరియు ఆయన సాధారణ వస్త్రములు కూడా కాదు, ప్రత్యేకంగా సిద్ధం చేయబడిన మాంసము మరియు వస్త్రములతో ఒడ్డున నిలబడి–చేపలు ఉన్నాయా అని అడుగుతూ అపొస్తలులను పిలిచారు; వారు రాత్రంతా కష్టపడ్డామని మరియు ఏమీ దొరకలేదని గట్టిగా లేదా  కేకలు వేసి బదులిచ్చారు. ఆయన పడవకు అవతలి వైపున వల వేయమని సూచించారు, అయితే అది వారికి మూర్ఖత్వంగా అనిపించి ఉండవచ్చు, ఎందుకంటే అది ఇదివరకే వేసిన చోటుకు కేవలం కొన్ని అడుగుల దూరమే ఉంటుంది, పైగా పడవ కూడా నిరంతరం అటు ఇటు తిరుగుతూనే ఉంది. అయినప్పటికీ, ఒడ్డున ఉన్న ఆ అపరిచితుని (stranger) లోని ఏదో ఒక విషయం వారిని ప్రభావితం చేసింది, దాంతో వారు వలను అవతలి వైపుకు వేశారు, వెంటనే ఆ వల పెద్ద చేపలతో నిండిపోయింది. పేతురు విషయానికొస్తే ఆ పాఠం అప్పటికే నేర్చుకోబడింది. ప్రభువు తనను అపొస్తలత్వానికి పిలిచినప్పుడు తమకు ఎదురైన ఇలాంటి అనుభవాన్నే ఆయన గుర్తుచేసుకున్నాడు, మరియు ఒడ్డున ఉన్నది ప్రభువేనని–మరొక ప్రత్యక్షత లేదా రూపం లో ఉన్నారని ఆయన త్వరగా గ్రహించాడు. పడవలు, వల లేదా చేపల కోసం వేచి చూడకుండా, ప్రభువుతో త్వరగా ఉండాలనే ఆరాటంతో మరియు ఇతర ప్రత్యక్షతల వలె ఇది కూడా

హఠాత్తుగా ముగిసిపోవచ్చనే అవగాహనతో, పేతురు నీటిలోకి దూకి ఒడ్డుకు ఈదుకుంటూ వెళ్ళాడు. అంతేకాకుండా, తాను అంతకు ముందు తన ప్రభువును ఎలా తిరస్కరించాడో గుర్తుచేసుకుంటూ, తన ప్రేమను మరియు నమ్మకత్వాన్ని వ్యక్తపరచాలని పేతురు ఆత్రుతగా ఉన్నాడు.

యేసు ప్రత్యేకంగా పేతురును ఉద్దేశించి తన మాటలను చెప్పినది ఈ ప్రత్యక్షతకు సంబంధించే: "యెహాను కుమారుడవైన సీమోనూ, వీరి [వీటి] కంటె నీవు నన్ను ఎక్కువగా ప్రేమించుచున్నావా?" – అంటే, ఈ పడవలు, వలలు మొదలైన వాటికంటే. పేతురును ఉద్దేశించి అడిగిన ఈ ప్రశ్న అందరికీ వర్తిస్తుంది, అయితే అందరికంటే పెద్దవాడు మరియు నాయకుడిగా, అలాగే కొద్ది కాలం క్రితమే "అందరూ నిన్ను విడిచిపెట్టినా, నేను మాత్రం నిన్ను విడిచిపెట్టను" అని ప్రత్యేకంగా చెప్పిన పేతురుకు ఇది ప్రత్యేకమైన ప్రాముఖ్యతను మరియు బలాన్ని కలిగి ఉంది. పేతురు ప్రభువుపై తన ప్రేమను ప్రకటించాడు, మరియు గొర్రెలను మేపమని, గొర్రె పిల్లలను మేపమని అతనికి



చెప్పబడింది. ఈ పాఠం సరైన సమయంలో నేర్పబడింది మరియు దీనిని మరెన్నడూ పునరావృతం చేయవలసిన అవసరం కలగలేదు. మనకు తెలిసినంత వరకు, పేతురు మరియు ఇతర అపొస్తలులు ఆ తర్వాత తమ అపొస్తలత్వ బాధ్యత యొక్క ప్రాముఖ్యతను ఎన్నడూ సందేహించలేదు, కానీ, తమ పూర్తి సమయాన్ని మరియు శక్తిని గొర్రెలను మరియు గొర్రె పిల్లలను మేపడానికి అంకితం చేశారు. వారు చూసిన ఈ అద్భుతం, భౌతిక విషయాలలో వారిని ఆశీర్వదించడానికి లేదా ఆటంకపరచడానికి ప్రభువుకు ఉన్న శక్తిని వారికి ఒప్పింపజేసింది, అలాగే తన అపొస్తలులుగా మరియు ప్రతినిధులుగా వారి ప్రతి అవసరమును ఆయన అదేవిధంగా తీరుస్తారని కూడా వారు నమ్మారు. ఈ పాఠం ఖచ్చితంగా సరైన సమయంలో ఇవ్వబడింది. తమ అనుభవంలో ఇది ముందే ఇవ్వబడి ఉంటే, అది నిస్సందేహంగా చాలా తక్కువ ప్రభావమును కలిగి ఉండేది: వారు అయోమయానికి గురై, చేపల వ్యాపారం గురించి నిర్ణయించుకోవడానికి వారిని అనుమతించడం, ఆపై వారి అనుభవంలోని మొట్టమొదటి రోజే వారికి ఈ శక్తివంతమైన పాఠాన్ని ఇవ్వడం అనేది జ్ఞానయుక్తమైన చర్య. ఇది మన ప్రభువు పునరుత్థానమునకు సంబంధించిన ఒక పాఠము మరియు ఆయన మార్పు చెందారనే వాస్తవాన్ని, అనగా ఆయన ఇకపై నరుడైన క్రీస్తుయేసు కాదని, ఇక ఎంతమాత్రము మానవ పరిస్థితులకు లోబడి లేరనే విషయాన్ని కూడా నిరూపించింది. ఆయన మళ్లీ వారి కంటికి కనిపించకుండా అదృశ్యమయ్యారు, అయితే ఒక నిర్దిష్ట స్థలంలో అందరూ సమావేశం కావడానికి ఒక సమయాన్ని నిర్ణయించారు.

నిర్ణయించబడిన ఈ సమావేశం నిస్సందేహంగా అపొస్తలుడైన పౌలు పేర్కొన్నదే– దీనిలోనే సుమారు ఐదు వందల మంది సహోదరులు ప్రభువు యొక్క భౌతిక రూపం (materialization) ను మరియు ప్రత్యక్షత

(manifestation) ను చూశారు. బోధించబడిన వివిధ పాఠాల పూర్తి సారాంశం మనకు తెలియదు, కానీ, ఆ పాఠాలు మాటల కంటే ఆచరణాత్మకమైన రీతిలోనే ఎక్కువగా ఉన్నాయని భావించడానికి మొగ్గు చూపుతున్నాము–అంటే, ఈ ప్రత్యక్షతలు ప్రభువు పునరుత్థానమును గురించి మరియు ఆయన భూసంబంధమైన స్థితి నుండి ఆత్మ సంబంధమైన స్థితికి మారారనే విషయాన్ని వారిని ఒప్పింపజేయడానికే ఉద్దేశించబడ్డాయి.

## దిగివచ్చినవాడు ఎవడో, ఆయనే ఎక్కిపోయినవాడు

## HE THAT DESCENDED IS THE SAME THAT ASCENDED

తర్వాతి ప్రత్యక్షత బహుశా, మన ప్రభువు ఆరోహణ సమయంలో ఒలీవల కొండపై జరిగినదే అయి ఉండవచ్చు. స్పష్టంగా, అపొస్తలులందరూ మరియు బహుశా ఇతరులు కూడా యెరూషలేముకు మరియు ఒలీవ కొండకు తిరిగి వచ్చారు, పై నుండి శక్తి పొందే వరకు యెరూషలేములోనే వేచి ఉండమని వారికి నిర్దేశించబడింది. వారు ఆయనతో ఉండి చివరి సూచనలను అందుకుంటున్న సమయంలోనే ఆయన వారి నుండి వేరు చేయబడ్డారు; వారు చూస్తున్న ఆ రూపం క్రమంగా మేఘాలలోకి వెళుతూ వారి దృష్టికి మరుగైపోయింది. ఈ ఏర్పాటులో, ఇంకా ఆత్మ ద్వారా జన్మించని మరియు తద్వారా ఆత్మ సంబంధమైన విషయాలను అర్థం చేసుకోలేని వారి [వీరి] కోసం ప్రభువు చేయగలిగిన అత్యుత్తమమైన పనిని చేశారు. ఆత్మలో నిజంగా జరిగిన [జరిగే] విషయాలను ఆయన మాంసరూపంలో ప్రతిబింబింపజేశారు. ఆ తరువాత, అపొస్తలులు ఆత్మ ద్వారా జన్మించిన పిమ్మట దీనిని అర్థం చేసుకోగలిగారు, మరియు వారి వ్రాతలు సహజ సిద్ధమైన మనుష్యుని కోణం నుండి కాకుండా, ఆత్మ సంబంధమైన జన్మను పొందిన కోణం నుండి మనకు అందుతున్నాయి.

ఈ పాఠం యొక్క సారాంశం మన ఆధార వచనం లో: "ఇప్పుడైతే నిద్రించిన వారిలో ప్రథమఫలముగా, క్రీస్తు మృతులలో నుండి లేపబడియున్నాడు" అని వ్యక్తపరచబడినట్లుగా ఉంది. ఇతరులు మరణమనే నిద్ర నుండి తాత్కాలికంగా మేల్కొల్పబడ్డారు, కేవలం ఆ తర్వాత మళ్లీ దానిలోకి జారిపోవడానికే, కానీ మన ప్రభువైన యేసు "మృతులలో నుండి జన్మించిన" మొదటివాడు, " నిద్రించిన వారిలో ప్రథమ ఫలము"– అపొస్తలుడు ప్రకటించినట్లుగా, " మృతులలో నుండి లేచుటలో ఆయనే మొదటివాడు." ఆయన పునరుత్థానము జీవ పునరుత్థానము– ఆత్మ సంబంధమైన స్థితిలో పరిపూర్ణతను పొందడం. ఆయన నిద్రించిన వారిలో ప్రథమ ఫలముగా ఉన్నందున, ఇతరులు కూడా అదేవిధంగా నిద్రించారని మరియు వారు కూడా పునరుత్థానంలో ఆత్మ సంబంధమైన వారిగా అదే పద్ధతిలో రాబోతున్నారని దీని అర్థం. ప్రథమ ఫలముగా ఉండుట అంటే ఇతరులు కూడా అదే రకానికి చెందినవారై ఉంటారని అర్థం, ఎందుకంటే మన ప్రభువు పునరుత్థానము మిగిలిన అన్ని పునరుత్థానముల కంటే ముందు జరిగినదనే కోణంలో ఆయన నిద్రించిన వారందరిలో ప్రథమ ఫలముగా ఉన్నప్పటికీ, మరొక కోణంలో ఆయన తన శరీరమైన సంఘమునకు ప్రథమ ఫలముగా ఉన్నారు. నిజానికి క్రీస్తు, శిరస్సు మరియు శరీరముగా, సమస్త లోకమునకు జీవములోనికి తీసుకురాబడిన ప్రథమ ఫలముగా ఉన్నారనేది ఇంకా విశాలమైన అర్థమును కలిగి ఉంది; అపొస్తలుడైన యాకోబు ఈ విషయాన్ని –**యాకోబు 1:18** లో, "ఆయన తాను సృష్టించిన వాటిలో మనము ప్రథమఫలముగా ఉండునట్లు సత్యవాక్యము వలన మనలను తన సంకల్ప ప్రకారము కనెను" అని వ్యక్తపరిచారు.

ఈ విధంగా, ప్రథమ ఫలాలు అనే పదాన్ని మనం రెండు కోణాల్లో అర్థం

చేసుకోవచ్చు: ఉదాహరణకు, స్ట్రాబెర్రీలు వసంతకాలంలో ఇతర పండ్ల కంటే ముందు వస్తాయి కాబట్టి అవి విశాలమైన అర్థంలో ప్రథమ ఫలములుగా మనం ఎలా చూస్తామో–అలాగే సంఘము దేవుని సృష్టిలో ఆయనకు ప్రథమ ఫలముగా ఉన్నదని చెప్పడంలో, ఆ సృష్టిలోని జీవులన్నింటికీ ఒకే విధమైన స్వభావం ఉంటుందని అర్థం కాదు. మరొక విధంగా చెప్పాలంటే, మొదట పండిన స్ట్రాబెర్రీలను ఆ స్ట్రాబెర్రీలలో ప్రథమ ఫలములుగా మనం చెప్పుకోవచ్చు. ఈ రెండవ అర్థంలోనే, మన ప్రభువైన యేసు సంఘమునకు ప్రథమ ఫలముగా ఉన్నారు; మరియు సంఘము సర్వసృష్టికి ప్రథమ ఫలముగా ఉన్నందున, క్రీస్తు కేవలం సంఘములోనే కాకుండా, మరణం నుండి జీవము యొక్క సంపూర్ణత్వము మరియు పరిపూర్ణత్వములోనికి ఎప్పటికైనా పూర్తిగా లేపబడే వారందరి విషయంలో కూడా ఈ ప్రాధాన్యతను లేదా అగ్రస్థానాన్ని కలిగి ఉంటారు.

---------------------

BIBLE STUDENTS

Food for New Creature